SAGAR CEMENTS LIMITED

SCL: SEC: NSE: BSE: 2025-26

23rd July, 2025

The National Stock Exchange of India Ltd.,
"Exchange Plaza", 5th Floor
Bandra – Kurla Complex
Bandra (East)
Mumbai – 400 051

The Secretary
BSE Limited
P J Towers
Dalal Street
Mumbai -400 001

Scrip Code: 502090

**Symbol** **SAGCEM**
**Series** **EQ**
**ISIN** **INE 229C01021**

Dear Sir,

**Newspaper Advertisement under Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015**

Pursuant to Regulation 47 and other applicable provisions of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we are submitting the copies of newspaper clipping where in the financial results of the company for the first quarter ended 30th June, 2025 were published in Newspaper of Financial Express and Andhra Prabha and the same were also available on the company's website www.sagarcements.in.

Thanking you

Yours faithfully
For Sagar Cements Limited

J.Raja Reddy
Company Secretary
M.No:A31113

SAGAR CEMENTS LIMITED

Encl: a/a



## మహిళా సంఘాల సభ్యులకు బీమా సౌకర్యం

- సభ్యురాలు ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.10 లక్షలు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**ములుగు, ఆంధ్రప్రభ ప్రతినిధి :** మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయల ఆ కుటుంబానికి బీమా అందుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే రెండు లక్షల రూపాయల వరకు రుణ బీమా అమలు అవుతుందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లాలో సుడిగాలి పర్యటన చేస్తూ రాష్ట్రటెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏటూర్ నాగారంలో కొత్తగా డీసీసీబీ బ్రాంచ్ కార్యాలయాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. అంతకు ముందు గోవిందరావుపేట, తాడ్వాయి. ములుగుమండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.

రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరుతోనే అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను మహిళ సంఘాలతో కొనుగోలు చేయించినట్లు చెప్పారు. స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాలచే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.

## కులగణనపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో ఆమోదించాలి

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- షాద్‌నగర్‌లో ఇందిరా మహిళ శక్తి సంబురాలు



**షాద్ నగర్, ఆంధ్ర ప్రభ):** కులగణనపై చిత్తశుద్ధి ఉంది కాబట్టి తమ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిందని, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కులగణనను పార్లమెంటులో ఆమోదించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళ వారం షాద్‌నగర్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఏర్పాటు చేశారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. మహిళా సంఘాలకు రూ. 3.25 కోట్ల చెక్కుల పంపిణితోపాటు లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తమకు కుల గణనపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే అసెంబ్లీలో ఆర్డినేన్స్ చేశామన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో ఆమోదించాలన్నారు. గత పది సంవత్సరాల కాలం ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, విద్యా, వైద్యం మరిచిపోయిందన్నారు. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే గొప్ప ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారన్నారు. మహిళ సంఘాలు సమిష్టిగా ఉండి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుకు నెలకు రూ.7 వేల కోట్ల మిత్తి కడుతున్నామన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మిగిలిన హామీలన్ని కచ్చితంగా నెరవేరుస్తామ న్నారు. పదేళ్లుగా ఇవ్వని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్ర భుత్వం ఇస్తుందన్నారు. కేవలం రంగారెడ్డి జిల్లాలోనే పది వేల నూతన రేషన్ కార్డులను అందిస్తున్నా మన్నారు. రేషన్ కార్డుపై పేదలకు సన్న బియ్యం అందజేస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## రాహుల్ ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారేమో?

- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాహుల్ గాంధీ ఫోన్‌ను కూడా రేవంత్ రెడ్డి ట్యాప్ చేసున్నారనే అనుమానం కలుగుతోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టుగా రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉన్నదని విమర్శించారు. మంగళవారం తెలం గాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని ఆరోపించిన ఆయన.. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి పలు పత్రికలు ఇప్పటికే నిజాలు బయటపెట్టాయన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు హోంమంత్రి కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని, దీనికి కేంద్రంలోని బీజేపీ సపోర్ట్ ఇస్తుందని ఆరోపించారు. హరీశ్‌రావుతో సంభాషణకు సంబంధించి ఢిల్లీలో ఓ జర్నలిస్టును సీఎం నిలదీశారని, ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే హరీశ్‌రావు- జర్నలిస్టుకు మధ్య జరిగిన సంభాషణ ముఖ్యమంత్రికి ఎలా తెలిసిందని ప్రశ్నించారు. ఒకవైపు పంజాగుట్ట పీఎస్ 243 కేసులో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతుండగా.. మరోవైపు రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నార న్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు ఈ నెల 14న నోటీసు వచ్చిన విషయం ముందే ఆయనకు ఎలా తెలిసిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌లో మోదీ, అమిత్‌షాలు కూడా భాగస్వాములేనన్న అనుమానం కలుగుతోందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. పారదర్శకత, చట్టం ప్రకారమే వ్యవహరిస్తున్నా మని సీఎం చెబుతున్నారని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఎవరి ఫోన్ ట్యాప్ చేస్తున్నారో.. సీల్డ్ కవర్‌లో పెట్టి హైకోర్టుకు సమర్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## శనగలు గొంతులో ఇరుక్కుని బాలుడు మృతి



**కౌటాల, ఆంధ్రప్రభ:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కనికి గ్రామంలో విషాదం నెలకొంది. కౌటాల సంతకు వెళ్లిన జాడి ప్రకాష్ వేయిం చిన శనగలు ఇంటికి తీసుకువచ్చాడు. తండ్రి తెచ్చిన శనగలను ప్రకాష్ కుమారుడు జాడి రుషి (4) ఆత్రంగా శనగలను నోట్లో వేసుకున్నాడు. అవి గొంతులో ఇరుక్కుని ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. రుషిని తీసుకుని కౌటాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. దీంతో కనికి గ్రామంలోని బాలుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు బోరున విలపించారు.

# హస్తిన బాటలో..

- నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్, మంత్రులు
- రేపు కులగణనపై కాంగ్రెస్ ఎంపీలకు ఇందిరా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్
- పాల్గొననున్న ఖర్గే, రాహుల్, ప్రియాంక
- బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రానికి పంపిన రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ప్రధానితో భేటీ



**హైదరాబాద్, ఆంధ్రప్రభపొలిటికల్ బ్యూరో:** తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రక్రియను పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించనున్నారు. ఇందుకు మంత్రులతో కలిసి బుధవారం ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే జనాభా లెక్కలను తేల్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు(బీసీలకు)42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆయనిచ్చిన వాగ్దానాన్ని పరిగణలోకి తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటి సర్వే నిర్వహించి కులాల లెక్కలను తేల్చారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లను అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు వీలుగా రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో ఈ అంశం చేర్చాలని మరో బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రతిష్టాత్మక నిర్ణయాన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని ఒత్తిడి తెస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీ ఎంపీలకు తెలంగాణ కులగణనపై అవగాహన కలిపించాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను కాంగ్రెస్ ఎంపీలకు వివరించాలని రాహుల్ గాంధీ ఇచ్చిన ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి బుధవారం ఢిల్లీ వెళుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయం ఇందిరా భవన్‌లో గురువారం సీఎం రేవంత్ కులగణన, అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బిల్లులు, గవర్నర్ ఆమోదం కోసం పంపిన 42శాతం బీసీ ముసాయిదా ఆర్డినెన్స్ అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి వివరించనున్నారు. ఈ ప్రక్రియపై ఎంపీలు అడిగే ప్రశ్నలకు సీఎం సమాధానాలిచ్చి వారికున్న అనుమానాలను నివృత్తి చేయనున్నారు. కార్యక్రమంలో పార్టీ జతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ పక్షం నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ సీనియర్ నేతలు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన రాజ్యాంగ సవరణ బిల్లును తక్షణమే ఆమోదించాలని ప్రధాని నరేంద్ర మోడీని కలిసి కోరాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఈ మేరకు రాహుల్ గాంధీని వెంట బెట్టుకుని పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ప్రధానిని కలవాలని రేవంత్ ప్రయత్నిస్తున్నారు. కాగా, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు.

## వరద నీటిపై హైడ్రా నిరంతర పర్యవేక్షణ

*వర్షం నీరు సాఫీగా వెళ్లేలా చర్యలకు ఉపక్రమణ*

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** వర్షం పడితే వరద నీరు ముంచెత్తకుండా హైడ్రా నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ఆర్‌యూబీలు, వంతెనలను పరిశీలించి ఎక్కడా నీరు నిలవకుండా జాగ్రత్త పడుతోంది. గత రెండు మూడు రోజులుగా వర్షాలు హైడ్రాకు అనుభవాలను నేర్పింది. వరద నివారణ చర్యలను ముమ్మరం చేసింది. వంతెనల పైన నీరు వెళ్లేందుకు ఉన్న రంధ్రాలను తెరిపిస్తున్నది. కొండాపూర్‌లోని కొత్తగూడ, హఫీజ్‌పేట్‌తో పాటు నగరంలోని అన్ని వంతెనలపైన నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటోంది. మదీనాగూడ దగ్గర నాలా క్లీనింగ్ పనులు చేపట్టారు. ఆర్‌యూబీల వద్ద సంపులు నిర్మించి ఆటోమేటిక్‌గా నీటిని తోడే వ్యవస్థను ఏర్పాటు చేశారు. అవి కొన్ని చోట్ల పని చేయకపోవడం.. సామర్థ్యానికి మించి వరద నీరు రావడంతో తలెత్తిన ఇబ్బందుల పరిష్కారంపై హైడ్రా దృష్టి సారించింది. మంగళవారం మెహిదీపట్నం, మాదాపూర్ ప్రాంతాల్లో వర్షం పడుతున్నప్పుడు సందర్శించిన హైడ్రా ఎమర్జెన్సీ, డీఆర్ఎఫ్ బృందాలు క్షేత్రస్థాయిలో వరద నిలవకుండా చర్యలు తీసుకున్నాయి. చింతల్, ఎల్‌బీనగర్ ఆర్‌యూబీలను కూడా హైడ్రా అధికారులు పరిశీలించారు. కాటేదాన్ అండర్ పాస్ (ఆర్‌యూబీ) వద్ద నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలను అధ్యయనం చేశారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, ఆర్ఎఫ్‌వో జయప్రకాష్, డీఎఫ్‌వో యజ్ఞనారయణ తదితరులు క్షేత్ర స్థాయిలో ఈ పనులను పరిశీలించారు.

# రైతులు ఇబ్బంది పడితే.. కఠిన చర్యలు తప్పవు

- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి
- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్యా రాకూడదు
- లబ్ధిదారులకు దగ్గరలోని కేంద్రాల నుంచి ఉచిత ఇసుక ఇవ్వాలి
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి
- అధికారులకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం
- సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం పేద వర్గాలకు చేయూతనిచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండాలని, వారి అవసరాలు తీర్చడంలో ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించే దిశగా రెవెన్యూ శాఖ యంత్రాంగం మరింత నిబద్ధతతో, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుల తిరస్కార ప్రక్రియలో సమస్యలు ఎదురై నిలిపివేయాల్సి వస్తే, సంబంధిత రైతులకు సరైన కారణాలు చూపాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్యా రాకూడదని, అందుకు ముడి సరుకు సకాలంలో సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. లబ్దిదారులకు దగ్గరలోని కేంద్రాల నుంచి ఉచిత ఇసుక సరఫరా చేయాలన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సచివాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణా రావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని అన్నారు. దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్, అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్‌కు సంబంధించి దాదాపు 6 లక్షల దరఖాస్తులు న్నాయని తెలిపారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖా స్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవా లన్నా రు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించా లని కలెక్టర్లకు సూచించారు. ఈనెల 27న జీపీవోలకు జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నా మని, పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు.

### ఇంటి నిర్మాణంలో ధరల నియంత్రణ

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు.



# త్వరలో పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి దశలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శ్రీకారం
- పేదలు నివసిస్తున్న చోటే జీప్లస్-3 ఇండ్ల నిర్మాణానికి చర్యలు
- రాష్ట్ర వ్యాప్తంగా స్థలాల గుర్తింపు చర్యలు వేగవంతం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఆంధ్రప్రభబ్యూరో:** గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో.. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జీప్లస్-3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మొదటి దశలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా స్థలాల గుర్తింపు, సేకరణ ప్రక్రియ మొదలు పెట్టామన్నారు. మంగళవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతో పాటు జీహెచ్ఎంసీ కమీషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్‌గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బీహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్స్‌పెక్షన్ యాప్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడటం లేదని, గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. దీంతో పట్టణ పరిధిలోని మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జీప్లస్-3 పద్దతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే చేపట్టి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని, దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉన్నదీ? జీప్లస్-3 పద్దతిలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు? అనే అంశాలపై ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్‌లలో కేటాయించిన వాటిలోకి హైదరాబాద్‌లో నివసిస్తున్న వారెవరూ నివసించడం లేదని, దాంతో 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయన్నారు. వీరందరికీ నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. కనీస వసతులను కల్పించి మిగిలి పోయిన 2బీహెచ్‌కే ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయా లన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్, జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వి కన్నన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ మరో మోసానికి కుట్ర

*బీజేఎల్‌పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్*

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డిలో డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డుపడుతోందంటూ తప్పుడు ప్రచారం చేస్తూ కుట్రలకు పాల్పడుతోందని బీజేఎల్‌పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ విమర్శించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలను రిజర్వేషన్ల పేరుతో మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకోవడానికి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎత్తుకున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీకి బీసీలను ముఖ్యమంత్రి చేసే దమ్ముందా అంటూ సవాల్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తూ బీసీలను మోసం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు క్రమేపీ బయటపడుతున్నాయని చెప్పారు. బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, బీజేపీపై నిందలు వేస్తూ పబ్బం గడుపుకోవాలనుకుంటే కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

*పిటిషన్‌ను ఉపసంహరించుకున్న వైవీ సుబ్బా రెడ్డి*

**న్యూ ఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో:** తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైసీపీ ఎంపీ సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఉప సంహరించుకున్నారు. కల్తీ నెయ్యి కేసులో తనను అక్రమంగా ఇరికించాలని ఏపీ ప్రభుత్వం చూస్తోందంటూ సుప్రీంలో సుబ్బారెడ్డి పిటిషన్ దాఖలు చేసారు. దీని పైన సీజేఐ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. కల్తీ నెయ్యి కేసుపై నియమించిన సిట్ దర్యాప్తును సుప్రీం కోర్టే పర్యవేక్షించాలని కూడా పిటిషన్‌లో సుబ్బారెడ్డి కోరారు. అయితే విచారణ సందర్భంగా ఈ అంశంపై ఇతర న్యాయ మార్గాలను పరిశీలిస్తున్నామని.. పిటిషన్‌ను ఉపసంహా రించుకుంటున్నట్లు సుబ్బారెడ్డి తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. సుబ్బారెడ్డి అభ్యర్థనతో పిటిషన్ ఉప సంహరణకు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం అనుమతి ఇచ్చింది.

# ఫిర్యాదుదారులను బెదిరించడం మానుకోవాలి

*డీజీపీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశం*

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** చట్టపరంగా న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే బాధితులను బెదరించడం మానుకోవాలని కింది స్థాయి పోలీసులను ఆదేశించాలని రాష్ట్ర డీజీపీని మానవ హక్కుల కమిషన్ (హెచ్ ఆర్‌సీ )ఆదేశించింది. ఈ మేరకు కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాడి చేయకపోయినా చేసినట్లు ఒప్పుకోవాలని సంతోష్‌నగర్ పోలీసులు బలవంతం చేస్తున్నారని ఆరోపిస్తూ 2018 లో జి ప్రశాంత్‌కుమార్‌తో పాటు మరో వ్యక్తి మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదును విచారించిన కమిషన్ మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993లోని సెక్షన్ 18 ప్రకారం ఫిర్యాదుదారుడిని వేధింపులకు గురిచేయవద్దని డీజీపీకి సిఫార్సు చేసింది. అవసరమైన చోట శాఖాపర చర్యలు తీసుకోవాలని సూచించింది. పిటిషన్‌ను ముగించింది.

## పక్కా ప్రణాళికతో బంగారం దొంగతనం

**సూర్యాపేట, ఆంధ్రప్రభ ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో సంచలనంగా మారిన బంగారం దొంగతనం లో పోలీసులు ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఐదుగురితో ఏర్పాటైన ఓ గ్యాంగ్ దాదాపు రెండు నెలలుగా సూర్యాపేటలో నివసిస్తూ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. 10 రోజుల క్రితం నుంచి సాయి సంతోషి జ్యువెలరీ షాపు వెనుక భాగంలో ఉన్న ఓ పాత ఇంట్లో చేరినట్లు స్థానికులు తెలిపారు.


**సాగర్ సిమెంట్స్ లిమిటెడ్**
CIN:L26942TG1981PLC002887
నమోదిత కార్యాలయము: ప్లాట్ నెం.111, రోడ్డు నెం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033.
ఫోన్: +91 40 23351571, ఫ్యాక్స్: +91 40 23356573, ఇ-మెయిల్: investors@sagarcements.in, వెబ్‌సైట్: www.sagarcements.in

**జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక**

(రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్టాండ్ అలోన్ - ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2025 (ఆడిట్ చేయనివి) | జూన్ 30, 2024 (ఆడిట్ చేయనివి) | ముగిసిన సంవత్సరం మార్చి 31, 2025 (ఆడిట్ చేసినవి) | కన్సాలిడేటెడ్ - ముగిసిన త్రైమాసికం జూన్ 30, 2025 (ఆడిట్ చేయనివి) | జూన్ 30, 2024 (ఆడిట్ చేయనివి) | ముగిసిన సంవత్సరం మార్చి 31, 2025 (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | నిర్వహణల నుండి మొత్తం ఆదాయం | 43,575 | 39,367 | 1,56,664 | 67,066 | 56,060 | 2,25,764 |
| 2 | కాలానికి నికర లాభం (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 1,892 | (533) | (11,734) | 2,390 | (4,755) | (25,636) |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు తరువాత) | 1,892 | (533) | (13,825) | 2,390 | (4,755) | (28,353) |
| 4 | పన్ను తరువాత కాలానికి నికర లాభం (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు తరువాత) | 1,144 | (376) | (8,548) | 749 | (3,220) | (21,668) |
| 5 | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి (పన్ను తరువాత) లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | 1,162 | (400) | (8,476) | 760 | (3,243) | (21,621) |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/- చొప్పున ప్రతి వాటాకు) | 2,614 | 2,614 | 2,614 | 2,614 | 2,614 | 2,614 |
| 7 | ఆస్తి అప్పుల పట్టిక తేదీ నాటికి రీ వాల్యుయేషన్ రిజర్వు మినహా రిజర్వులు | 71,333 | 79,162 | 70,171 | 81,450 | 1,00,294 | 81,316 |
| 8 | సెక్యూరిటీస్ ప్రీమియం రిజర్వు | 88,351 | 88,351 | 88,351 | 88,351 | 88,351 | 88,351 |
| 9 | నాన్-కంట్రోలింగ్ వడ్డీ | - | - | - | 7,778 | 7,467 | 7,152 |
| 10 | నికర సంపద | 1,62,298 | 1,70,127 | 1,61,136 | 1,80,193 | 1,98,726 | 1,79,433 |
| 11 | చెల్లించిన డెబ్ట్ క్యాపిటల్ / ఔట్ స్టాండింగ్ డెబ్ట్ | - | 2,308 | 1,154 | - | 2,308 | 1,154 |
| 12 | ఔట్ స్టాండింగ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ వాటాలు | - | - | - | - | - | - |
| 13 | డెబ్ట్ ఈక్విటీ నిష్పత్తి | 0.32 | 0.30 | 0.30 | 0.86 | 0.74 | 0.80 |
| 14 | ప్రతి వాటాకు ఆర్జనలు (రూ. 2/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ | 0.88 | (0.29) | (6.54) | 0.57 | (2.46) | (16.58) |
| 15 | మూలధన విమోచన రిజర్వు | - | - | - | - | - | - |
| 16 | డిబెంచర్ విమోచన రిజర్వు | - | - | - | - | - | - |
| 17 | డెబ్ట్ సర్వీస్ కవరేజ్ నిష్పత్తి | 1.32 | 0.94 | 0.46 | 1.34 | 0.68 | 0.47 |
| 18 | వడ్డీ సర్వీస్ కవరేజ్ నిష్పత్తి | 2.97 | 2.30 | 1.67 | 2.32 | 1.52 | 1.22 |

సూచనలు :
1. సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క పై స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడగా జులై 21, 2025న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. జూన్ 30, 2025 తో ముగిసిన త్రైమాసికం యొక్క పరిమిత సమీక్షకు సంబంధించి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు మార్పు చేయని నిర్ణయాన్ని విడుదల చేశారు.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 మరియు రెగ్యులేషన్ 52 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలైన త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ www.sagarcements.in మరియు బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com వెబ్‌సైట్లపై కూడా అందుబాటులో గలవు.
3. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు పూర్వపు ఆడిటర్లచే సమీక్షించబడినవి వారు మార్పులేని సమీక్ష ముగింపును వ్యక్తపర్చినారు. మార్చి 31, 2025 సంవత్సరం కొరకు కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు పూర్వపు ఆడిటర్లచే ఆడిట్ నిర్వహించబడినవి, వారు మార్పులేని ఆడిట్ అభిప్రాయాన్ని వ్యక్త పర్చినారు.

సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ కొరకు
సం/-
డా॥ ఎస్. ఆనంద్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం : హైదరాబాద్
తేది : 21.07.2025